RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :12 - సంచిక : 28- పేజీలు : 8 - వెల : రూ : 3 - శనివారం 22 , జూన్ 2024

## హై లైట్స్

### ఏపీ స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు నామినేషన్



అమరావతి - వాస్తవతెలంగాణ : ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ పదవికి టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్న పాత్రుడు( నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు తరుపున కూటమి నాయకులు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం , జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తో పాటు మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు , సత్యకుమార్, నాదెండ్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు. రేపు ఉదయం 10.30 గంటలకు శాసనసభ ప్రారంభం పిదప శుక్రవారం ఎమ్మెల్యేలుగా ప్రమాణ స్వీకారం చేయని సభ్యులతో ప్రమాణం చేయించిన తరువాత ఉదయం 11 గంటలకు ఎన్నిక ప్రక్రియ మొదలవుతుంది. శాసనసభలో మెజారిటీ సభ్యులు కూటమి వారే ఉండడంతో స్పీకర్ ఎన్నిక ఏకగ్రీవం కానున్నది. శాససనసభలో అత్యధికంగా ఎనిమిది సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన అయ్యన్నపాత్రుడికి చంద్రబాబు స్పీకర్ పదవికి ఎంపిక చేశారు. పట్నం ఎమ్మెల్యే, బీసీ సామాజికవర్గానికి చెందిన తెలుగుదేశం సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు నామినేషన్ వేయనున్నారు. అంతకుముందు సభ ప్రాంగనానికి చేరుకున్న సీఎం చంద్రబాబు అసెంబ్లీ మెట్లకు ప్రణమిల్లి సభ లోపలికి వచ్చారు. రెండున్నరేండ్ల తర్వాత చంద్రబాబు శాసనసభకు రావడం ఇదే మొదటిసారి. 2021లో సీఎంగానే మళ్లీ సభకు వస్తానని ఆయన శపథం చేసిన విషయం తెలిసిందే. చంద్రబాబుకు పవన్ కల్యాణ్ మంత్రులు, ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఇక జనసేనాని ఉపముఖ్యమంత్రి హెూదాలో శాసనసభకు హాజరయ్యారు. ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందడం ఇదే తొలిసారి.



### ఇటలీలో విషాదకరరీతిలో భారతీయ వ్యక్తి మృతి..

రోమ్ ఇంటర్ డెస్క్ : ఇటలీలో వ్యవసాయ కార్మికుడిగా పని చేస్తున్న 31 ఏళ్ల పంజాబీ వ్యక్తి విషాదకర రీతిలో ప్రాణాలు కోల్పోయాడు. వ్యవసాయక్షేత్రంలో పనిచేస్తున్న సమయంలో అతని చేయి తెగిపోయింది, అయితే ఉద్యోగం కల్పించిన యజమానులు ఆ వ్యక్తికి వైద్యం అందించకుండా అతన్ని రోడ్డుపై వదిలేశారు. రోమ్ వద్ద ఉన్న లాజియోలోని కూరగాయల క్షేత్రంలో సత్నం సింగ్ పనిచేస్తున్నాడు. హెవీ మెషినరీతో పనిచేస్తున్న సమయంలో అతను గాయపడ్డాడు.

**అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి**



# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ స్పీకర్

**పోచారం శ్రీనివాస్ రెడ్డి**

హైదరాబాద్ - వాస్తవతెలంగాణ : తెలంగాణ అసెంబ్లీ మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం ఉదయం పోచారం ఇంటికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. ఆయనను కాంగ్రెస్‌లో చేరాలని ఆహ్వానించారు. రేవంత్ ఆహ్వానం మేరకు పోచారం, ఆయన కుమారుడు భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి, భాస్కర్ రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పారు రేవంత్ రెడ్డి. పార్టీలో చేరారు. పోచారం సూచనలకు తప్పకుండా ప్రాధాన్యత ఇస్తాం. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతుల సంక్షేమానికి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎన్నో సేవలందించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి భవిష్యత్‌లో సముచిత స్థానం కల్పిస్తామని



రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అనంతరం పోచారం మాట్లాడుతూ.. రైతు బిడ్డను కాబట్టి..వ్యవసాయంతో ఉన్నటువంటి అనుబంధం తెలుసు కాబట్టి వారు తీసుకుంటున్న నిర్ణయాలకు అండగా ఉండాలని, రైతులు బాగుపడాలని, వారి కష్టాలు తీరాలని ఉద్దేశంతో రేవంత్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. కొన్ని సమస్యలు వస్తాయి.. వాటిని అధిగమిస్తూ ముందుకు వెళ్తున్నారు. వారి కేబినెట్‌ను అభినందిస్తున్నాను. నా జీవితంలో రాజకీయంగా ఆశించేది ఏం లేదు. రైతులతో పాటు వ్యవసాయం బాగుండాలి. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రగతిలో చేదోడు వాదోడుగా ఉండాలని నిర్ణయించుకున్నాను అని పోచారం తెలిపారు. టీఆర్ఎస్ కంటే ముందు టీడీపీలో ఉన్నాను. ఆనాడు ఉన్న పరిస్థితులను బట్టి టీఆర్ఎస్‌లో చేరాను. కాంగ్రెస్ పార్టీతోనే నా రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. మళ్లీ చివరగా రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. రేవంత్ కార్యక్రమాలు నచ్చి వారి నాయకత్వాన్ని బలపరచాలని కాంగ్రెస పార్టీలో చేరాను. రైతుల సంక్షేమాన్ని మాత్రమే నేను కోరుకుంటున్నాను. రేవంత్‌ను భగవంతుడు ఆశీర్వదించాలని ప్రార్థిస్తున్నానని పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రగతిపై ప్రపంచప్రఖ్యాత

### మ్యాగజైన్ ది ఎకానమిస్ట్ కథనం.. ట్వీట్ చేసిన కేటీఆర్



హైదరాబాద్ వాస్తవతెలంగాణ : కొత్త రాష్ట్రమైన తెలంగాణ పదేళ్లలో అద్భుతమైన ప్రగతిని సాధించి.. మరిన్ని కొత్త రాష్ట్రాలు ఏర్పాటు చేసేందుకు ఒక సక్సెస్‌ఫుల్‌గా మోడల్ అయ్యిందంటూ ప్రపంచంలోని ప్రఖ్యాత మ్యాగజైన్ ది ఎకానమిస్ట్ కథనాన్ని ప్రచురించింది. ఇప్పటికైనా పదేళ్ల తెలంగాణ ప్రగతి ప్రస్థానంపైన బురద జల్లడం మానుకొని, అభివృద్ధి యజ్ఞాన్ని ముందుకు తీసుకుపోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికే ఒక అభివృద్ధి మోడల్‌గా తయారైదంటూ కథనంలోని లెక్కలను కేటీఆర్ ట్వీట్ చేశారుతెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయాలు :తెలంగాణ ఏర్పడిన నాటికి స్థాపిత విద్యుత్ సామర్థ్యం 7.8 గిగావాట్లు నుంచి 19.3 గిగావాట్లకు పెరిగింది. ఐటీ ఎగుమతులు 2014 నుంచి 2023 వరకు 9 ఏళ్లలో నాలుగు రెట్లు పెరిగాయి. తెలంగాణ ఐటీ దిగుమతులు ప్రస్తుతం 29 బిలియన్ డాలర్లు. ఐటీ ఉద్యోగాలు దాదాపు మూడు రెట్లు పెరిగి 9, 00,000కి చేరుకున్నాయి. రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాలలోపు దేశ జీడీపీ 4.1 శాతం నుంచి 4.9 శాతానికి తెలంగాణ కంట్రిబ్యూషన్ పెరిగింది. ప్రపంచ ప్రఖ్యాత మాగజైన్లు సైతం తెలంగాణ పదేళ్ల ప్రగతి ప్రస్తానాన్ని గొప్పగా కొనియాడుతున్న నేపథ్యంలో, ఇకనైనా కాంగ్రెస్ పాలకులు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పై

# కొలువుదీరిన ఏపీ అసెంబ్లీ..

## ఎమ్మెల్యేలుగా చంద్రబాబు, పవన్ ప్రమాణస్వీకారం



అమరావతి - వాస్తవతెలంగాణ : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత తొలిసారిగా అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ హెూదాలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వారితో ప్రమాణం చేయించారు. తర్వాత అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత ప్రమాణం చేశారు. వరుసగా మంత్రులు, ఎమ్మెల్యేలందరితో స్పీకర్ ప్రమాణం చేయిస్తున్నారు. గంటకు సగటున 25 మంది సభ్యుల ప్రమాణం చొప్పున 7 గంటల పాటు ఈ ప్రక్రియ సాగనుంది. సభ్యులందరి ప్రమాణం పూర్తయ్యాక స్పీకర్ ఎన్నిక ప్రక్రియ ఉంటుంది. స్పీకర్ పదవికి నర్సీపట్నం ఎమ్మెల్యే, బీసీ సామాజికవర్గానికి చెందిన తెలుగుదేశం సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు నామినేషన్ వేయనున్నారు. అంతకుముందు సభ ప్రాంగనానికి చేరుకున్న సీఎం చంద్రబాబు అసెంబ్లీ మెట్లకు ప్రణమిల్లి సభ లోపలికి వచ్చారు. రెండున్నరేండ్ల తర్వాత చంద్రబాబు శాసనసభకు రావడం ఇదే మొదటిసారి. 2021లో సీఎంగానే మళ్లీ సభకు వస్తానని ఆయన శపథం చేసిన విషయం తెలిసిందే. చంద్రబాబుకు పవన్ కల్యాణ్ మంత్రులు, ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఇక జనసేనాని ఉపముఖ్యమంత్రి హెూదాలో శాసనసభకు హాజరయ్యారు. ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందడం ఇదే తొలిసారి.

# యోగా సాధనతో సకారాత్మక ఆలోచనలు: ప్రధాని మోదీ



శ్రీనగర్ - వాస్తవతెలంగాణ : ప్రపంచ యోగా గురుగా భారత్ మారిందని ప్రధాని మోదీ అన్నారు. యోగా ప్రాముఖ్యత రోజురోజుకు పెరుగుతున్నదని చెప్పారు. యోగా సాధన వల్ల సకారాత్మక ఆలోచనలు వస్తాయని తెలిపారు. యోగా, ధ్యానంతో మన ఏకాగ్రత పెరుగుతుందన్నారు. శ్రీనగర్‌లోని దాల్ సరస్సు ఒడ్డున ఉన్న షేర్-ఏ-కశ్మీర్ కాన్ఫరెన్స్ హాల్ వద్ద జరిగిన అంతర్జాతీయ యోగా దశాబ్ది వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ప్రజలతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జమ్ముకశ్మీర్‌లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో 50 వేల మంది పాల్గొన్నారన్నారు. శ్రీనగర్‌లో ఒక శక్తి ఉందని, యోగా ద్వారా దానిని మరింత పెంచుకోవచ్చని తెలిపారు. గత పదేండ్లుగా ప్రపంచవ్యాప్తంగా యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని చెప్పారు. 2014లో తొలిసారి తాను అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి ఐక్యరాజ్యసమితిలో ప్రతిపాదించానన్నారు. భారతదేశ ప్రతిపాదనకు 177 దేశాలు మద్దతిచ్చాయని చెప్పారు. ఇదొక రికార్డు అని తెలిపారు. అప్పటి నుంచి యోగా దినోత్సవం సరికొత్త రికార్డులు సృష్టిస్తూనే ఉందన్నారు. విదేశాల్లో యోగా చేసేవారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నదని వెల్లడించారు. యోగా నేర్పేందుకు వందల సంఖ్యలో సంస్థలు వెలిశాయన్నారు. జర్మనీలో ప్రస్తుతం కోటిన్నరమంది నిత్యం యోగా చేస్తున్నారని తెలిపారు. యోగా నేర్పే మహిళకు పద్మశ్రీ పురస్కారం కూడా దక్కిందన్నారు. మన దేశంలోని అనేక వర్సిటీలు యోగా కోర్సులు ప్రారంభించాయని చెప్పారు. యోగా.. ఇవాళ కోట్లమందికి దైనందిన కార్యక్రమైంది. యోగా ప్రాముఖ్యతను అనేక దేశాల నేతలు తనను అడిగారని వెల్లడించారు. యోగా వల్ల శారీరకంగా, మానసికంగా మార్పులు వస్తాయన్నారు. నేడు పదో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు తమ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని కోరుతున్నానని చెప్పారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రపంచం నలుమూలలా యోగా చేస్తున్న అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# సంగారెడ్డి ప్రభుత్వ కళాశాలలో యోగా దినోత్సవం.




సంగారెడ్డి – వాస్తవతెలంగాణ న్యూస్ ప్రతినిధి : తార ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎన్ విభాగాలు ఎన్సిసి ఎన్వైకే మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.ఎస్.రత్నం ప్రసాద్ తెలిపారు. ప్రపంచానికి భారతదేశం అందించిన ఒక ఆధ్యాత్మిక జీవన విధానమే యోగాని యోగ ద్వారా శరీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసము సమకూరుతుందని యోగ ఒక మానసిక జీవన విధానంలో భాగమని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగ ఆసనాలు ప్రణయానం వంటివి చేస్తే శరీరక సౌందర్యం కలగడంతో పాటు మానసిక పరిపూర్ణత సాధ్యమవుతుందని అన్ని రకాల రోగాలు యోగ విధానము ద్వారా నివారించబడతాయని తెలిపారు. అందుకే యోగ యొక్క ప్రాధాన్యతను గుర్తించి ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం జూన్ 21వ అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటించడం జరిగిందని తెలిపారు. అందుకే యోగా ప్రపంచ ప్రభుత్వం అనుసరించు తున్నటువంటి ఒక నా జీవన విధంగా మారిందని దీనిని భారతీయులుగా మనందరం గర్వించాలని తెలిపారు. ప్రపంచంలోని అన్ని దేశాల కంటే భారత దేశంలోనే మానవీయ సంస్కృతి ఒక ఆధ్యాత్మిక విలువలు పుష్కలంగా ఉండటమే కళా ప్రపంచ దేశాలన్నీ వీటిని అనుసరిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డాక్టర్ అశ్విని రెడ్డి అధ్యాపకులు వాలంటరీ ఎన్సిసి క్యాండిడేట్లు యోగ మరియు ఆసనాలు చేయడం జరిగిందని తెలిపారు.

## సంగారెడ్డి జిల్లా జిల్లా కేంద్రలయంలో యోగా వేడుకలు.






సంగారెడ్డి – వాస్తవతెలంగాణ న్యూస్ ప్రతినిధి : ఈరోజు సంగారెడ్డి పట్టణంలోని జిల్లా కేంద్రం గ్రంథాలయంలోని వాగ్దేవి కళావేదిక మండపంలో పదవ ఇంటర్నేషనల్ యోగ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోన వేణుగోపాలకృష్ణ సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు దేశ్పాండే మరియు పతాంజలి జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ సంగారెడ్డి జిల్లా ఎన్జీవో అధ్యక్షులు వైద్యనాథ్ గారు తదితరులు పాల్గొని ప్రసంగించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనసును శరీరంలోని అన్ని భాగాలను ఏకం చేయడం ఆరోగ్యాన్ని అందించే సాధనం బరువులు ఎత్తకుండా పరుగు పెట్టకుండా చేసే వ్యాయామం యోగాని ప్రపంచవ్యాప్తంగా అనేక యోగ సెంటర్ల నెలకొల్పుతున్నారని ప్రపంచానికి యోగ గురువుగా భారతదేశం గర్వించే దేశంగా యోగ మన జీవనశైలిలో భాగంగా మారారని అదే విధంగా యోగా నేర్పించి మహిళా టీచర్ కు పద్మశ్రీ పురస్కారం దక్కిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు ఈ యొక్క కార్యక్రమం తర్వాత యోగ గురువులను సాలులతో సత్కరించారు

## డంపింగ్ యార్డు తొలగించాలి...

### బయన్న గూడ గ్రామస్తులు



వాస్తవతెలంగాణ న్యూస్ శంకర్పల్లి: బయన్నగూడ గ్రామంలో నిర్మిస్తున్న చెత్త డంపింగ్ యార్డ్ పనులను వెంటనే నిలిపివేయాలని జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్ కు గ్రామస్తులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ.. శంకర్పల్లి మండలం మహాలింగపురం గ్రామపంచాయతీకి అనుబంధ గ్రామమైన బయన్నగూడ గ్రామంలో చెత్త డంపింగ్ యార్డ్ నిర్మాణం చేపట్టగా పనులు నిలిపివేయడం జరిగిందని తెలిపారు. ఇక్కడ చెత్త వేయడం వల్ల చెత్తను కాల్చివేయడంతో వచ్చే పొగ ద్వారా ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తాము అడ్డుకోవడంతో మూడు సంవత్సరాల క్రితమే మరోచోట చెత్త వేశారని మళ్లీ మూడు సంవత్సరాల తర్వాత తిరిగి మళ్ళీ మా గ్రామ పరిధిలో చెత్త వేస్తూ నిర్మాణ పనులు చేపట్టడం ఏంటని వారు ప్రశ్నించారు. మహాలింగాపురం గ్రామం లోని 11వార్డుల నుంచి సేకరించిన చెత్తను బయన్న గూడ లో వేయడం ఏంటని గ్రామస్తులు అందరూ అభ్యంతరం చెప్పినప్పటికీ తిరిగి పనులు చేపడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్లో డంపింగ్ యార్డ్ పనులు నిలిపివేసిన సమయంలో గ్రామ కార్యదర్శిగా సంగారెడ్డి ఉన్నాడని ప్రస్తుతం కూడా ఆయనే ఉన్నాడని కావాలని తమ గ్రామం పై కక్ష కట్టి నిర్మాణం పనులు చేపడుతున్నాడని వారు ఆరోపించారు. డంపింగ్ యార్డ్ పనులు నిలిపివేయాలని మండల పంచాయతీ అధికారి, మండల అభివృద్ధి అధికారికి, గ్రామ ప్రత్యేక అధికారి శంకరపల్లి తహసిల్దార్ సురేందర్ కు కూడా వినతి పత్రం ఇచ్చామని వారు తెలిపారు. సమీపంలో తమ ఆరాధ్య దైవమైన బయన్న దేవాలయం ఉందని ఎట్టి పరిస్థితుల్లో తాము చెత్త డంపింగ్ యార్డ్ పనులు చేపడితే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏనుగు నరసింహారెడ్డి, పాపిరెడ్డిగారి కాంతిరెడ్డి, వెంకట్ రెడ్డి,నామాల బుచ్చయ్య , విష్ణువర్ధన్ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 15 లక్షలతో నిర్మించిన సంపును ప్రారంభించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్.



సంగారెడ్డి వాస్తవతెలంగాణ న్యూస్ ప్రతినిధి. సంగారెడ్డి మండలం వనల్వాది శివాలలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద 15 లక్షల రూపాయలతో నిర్మించిన అటువంటి సంపును సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు శుక్రవారం ప్రారంభించారు. డిసిసిబి ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ మాణిక్యం, అలాగే ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ లకు ఇలాంటి సబ్బులు ఉండడం మంచిదని తెలిపారు నీటి వసతి వారికి ఎప్పుడూ ఉంటుందని తెలిపారు నీరు లేకపోతే డబ్బులు బెడ్ రూమ్ లో ఉండడం కష్టమని ఆయన తెలిపారు అందుకని 15 లక్షలతో సంపును నిర్మించామని ఎమ్మెల్యే తెలిపారు. జడ్పిటిసి సునీత, టిఆర్ఎస్ నాయకులు బుచ్చిరెడ్డి, రవితేజ ఎంపీడీవో యాదగిరిరెడ్డి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రవి పంచాయతీ కార్యదర్శి రాజలింగం పాల్గొన్నారు.



సింగరేణి కోల్ బ్లాకుల వేలంలో రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కంపెనీ పాల్గొనకూడదు.సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక డిమాండ్.

రామగుండం, వాస్తవతెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)హెచ్ఎంఎస్ రియాజ్, జే నారాయణ, ఐ ఎఫ్ టి యు ఐ కృష్ణ, ఈ నరేష్, టి ఎస్ యు ఎస్ కామెర గట్టయ్య, కుమారస్వామి, ఏ ఐ ఎఫ్ టీ యు జి రాములు, ఎం రాయమల్లు, జి ఎల్ బి కే ఎస్,ఐఎఫ్టియు ఈ రామకృష్ణ, ఈ రాజేందర్, టిఎన్టిసి నిమ్మకాయల ఏడుకొండలు, దామోదర్ రెడ్డి, కోటగిరి పాపయ్య.లు పాల్గొన్నారు తేదీ జులై 3న హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మేధావులు ట్రేడ్ యూనియన్లతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించుటకు నిర్ణయం తీసుకోవడం జరిగింది.జూన్ 24 నుండి జూలై 3వ తేదీ లోపున సింగరేణిలోని కోల్ మైండ్స్ పై గేట్ మీటింగ్ నిర్వహించాలని కొత్తగూడెం, భూపాలపల్లి,శ్రీరాంపూర్, గోదావరిఖనిలో ప్రెస్ మీట్స్ నిర్వహించాలని విస్తృత ప్రచారం చేయాలని తీర్మానించడం జరిగింది. రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం మరొక తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి సింగరేణిలోని కార్మికులు ఎదుర్కొంటున్న వాస్తవపరిస్థితులు మరియు సింగరేణి బ్లాకులు సింగరేణికే చెందాలని వేలంలోకి పోకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించడం జరిగింది.ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు రియాజ్, ఐ కృష్ణ,కామెర ఘటయ్య, జి రాములు, రాజేందర్, ఏడుకొండలు మాట్లాడుతూ సింగరేణి నాలుగు బొగ్గు బ్లాకులు సింగరేణికే చెందాలని రాష్ట్ర ప్రభుత్వం గుజరాత్ రాష్ట్రంలో నిర్వహించినట్టుగానే మన రాష్ట్రంలో కూడా అదే విధానం పాటించాలని వేలంలోకి రాష్ట్ర ప్రభుత్వం గానీ సింగరేణి గానీ వెళ్ళకూడదని ఎవరు పాల్గొన్న కార్మికులు ప్రజలు హర్షించారని వేలం ద్వారా ఏ కంపెనీ ఈ బొగ్గు బ్లాక్లని కైవసం చేసుకున్న ఆ ప్రాంతంలో ప్రజలందరినీ కదిలించి బొగ్గు పెల్ల కూడా కార్పొరేట్ శక్తులకు చందనీయమని ఎంతటికైనా ప్రతిఘటించి సింగరేణి సంస్థను సింగరేణి భవిష్యత్తును కాపాడుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు

## సంగారెడ్డిలో నీటి పరీక్షకు వ్యతిరేకంగా నిరాశన ర్యాలీ




సంగారెడ్డి – వాస్తవతెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి పట్టణంలోని నీటి పరీక్ష పేపర్ లీకేజీ కారణాలను కఠినంగా శిక్షించాలని కోరుతూ ఎస్ ఎఫ్ ఐ డివైఎఫ్ఐ ల ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహం నుంచి కొత్త బస్టాండ్ వరకు శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శిలు మహేష్ అనిల్ మాట్లాడుతూ నీటి ప్రవేశ పరీక్షలు గ్రేస్ మార్కులు పొందిన వారి స్కోరు కార్డులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ టి ఏ బాధ్యతలను తొలగించాలని కోరారు. నీటి పరీక్ష రాసిన వారిలో 7 2 0 మార్కులకు 720 రావడం ఇది అందరినీ కలత చెందిన విషయమని వారు తెలిపారు. ఈ యొక్క ప్రభుత్వం ఈ యొక్క నీటిని రద్దుచేసి మళ్లీ నీటి ఎగ్జామ్ పెట్టాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రజాసంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం ప్రారంభోత్సవం






తెల్లాపూర్ – వాస్తవతెలంగాణ : ప్రజాసంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ అన్నారు. రాజకీయాలలో గెలుపోటములు సహజమని, అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో రూ.8 కోట్ల 40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన మున్సిపల్ పరిపాలన భవనాన్ని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మల్లేపల్లి లలిత సోమిరెడ్డి లతో కలిసి మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా, మహనీయుల విగ్రహాలను మంత్రి ఆవిష్కరించారు. రూ.2 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన గద్దర్ మల్టీపర్పస్ ఆడిటోరియం నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మల్లెపల్లి లలిత సోమిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ... శర వేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గ అభివృద్ధికి అందరి భాగస్వామ్యం అవసరమని అన్నారు. ఈదుల నాగులపల్లి, న్యూ ఎంఐజీ కాలనీ మధ్య కనెక్టివిటీ రోడ్డు నిర్మాణాన్ని త్వరలో చేపడతామన్నారు. తెల్లాపూర్ మునిసిపాలిటీలో అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణాన్ని 15 రోజుల్లో మొదలు పెడతామని హామీ ఇచ్చారు. చెరువులను, కుంటలను కాపాడుకోవాలి అన్నారు. ప్రకృతిని రక్షించుకోకపోతే భవిష్యత్తు తరాలకు మనుగడ ఉండదని హితవు పలికారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చేపట్టే ప్రతిపనిలో ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం మెదక్ ఎంపీ రఘునందన్ ..డుతూ.. తెలంగాణపురం శాసనం ద్వారా తెల్లాపూర్ కు ఎంతో చారిత్రాత్మక నేపథ్యం ఉందని, తెలంగాణపురం అనే పేరును పెట్టే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలని సూచించారు. తెల్లాపూర్ అండర్ పాస్ రైల్వే బ్రిడ్జిని పొడిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డిఓ వసంతకుమారి, అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్, మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, తెల్లాపూర్, అమీన్ పూర్ మున్సిపల్ కమిషనర్లు సంగారెడ్డి, జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఫ్యాప్టో సెక్రెటరీ జనరల్ గా చిరంజీవి

### -శుభాకాంక్షలు తెలిపిన పలువురు ఏపీటీఎఫ్ నాయకులు



గూడూరు– వాస్తవతెలంగాణ : రాష్ట్ర ఫ్యాప్టో సెక్రెటరీ జనరల్ గా ఏ పి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ చిరంజీవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.శుక్రవారం ఎస్.టి.యు కార్యాలయం విజయవాడ లో జరిగిన రాష్ట్ర ఫ్యాప్టో కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఫ్యాప్టో ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలలో ఏపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్.చిరంజీవి ని రాష్ట్ర ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫ్యాప్టో సెక్రెటరీ జనరల్ గా ఎన్నుక కావడం పట్ల గూడూరు డివిజన్ డివిజన్ ఏపీటీఎఫ్ నాయకులు శివరామి రెడ్డి,ఎం .రమణయ్య, బాబు, శివ, జైపాల్, భాస్కర్ రెడ్డి, మురళీమోహన్, తదితరులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# జర్నలిస్ట్ కాలనీలో రామోజీరావుకు ఘన నివాళి



పటాన్చెరు, వాస్తవతెలంగాణ న్యూస్: కలం యోధుడు.. ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతి పట్ల చింతిస్తూ కాజిపల్లి జర్నలిస్ట్ కాలనీలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. సీనియర్ ఎా (ౖతి ేక యఁ ు ు ల ు న త్యనారాయణ, ఆనంద్ మాట్లాడుతూ పత్రిక రంగంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు రామోజీరావు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# యోగా దినోత్సవ శుభాకాంక్షలు

## -బిజెపి పట్టణ అధ్యక్షుడు సురేష్



శంకర్పల్లి – వాస్తవతెలంగాణ న్యూస్‌బీ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని రామ్ మందిరంలో యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు బీర్ల సురేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ ధ్యానము మరియు యోగాసనాల గురించి వివరించారు ప్రతిరోజు యోగా చేయడం వలన ఆరోగ్యంగా ఉంటామని మరియు మానసిక ఆందోళనలు అన్ని దూరం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## పాథమిక పాఠశాలలో

# ఘనంగా ప్రపంచ యోగ దినోత్సవం





చోట కుర్, వాస్తవతెలంగాణ న్యూస్,ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా చౌట కుర్ మండల పరిధిలోని తాడ్ దాన్ పల్లి లో ఉన్నత ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం రోజున ఇంటర్నేషనల్ యోగ డే ను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు స్వరూప,మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి డా. సిద్ధమ్మ యోగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మీనాక్షి,ఉపాధ్యాయురాలు స్వరూప, సబియా,అంగన్వాడి టీచర్, మంజుల, లలిత, జ్యోతి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి మండలం, కొజ్జాగూడ గ్రామస్తుల ఆవేదన.

## మాకు బొంద పెట్టుకునే హక్కు లేదా



శంకర్పల్లి – వాస్తవతెలంగాణ న్యూస్ : మాకు బొంద పెట్టుకునే హక్కు లేదా అని రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం, కొజ్జాగూడ గ్రామస్తులు ప్రశ్నించారు. తరాలుగా ఆ గ్రామంలోని సర్వే నంబర్ 85 లో స్మశాన వాటిక నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం అదే గ్రామానికి చెందిన జొన్నాడ నర్సింలు ఈ భూమి తను కొనుగోలు చేశానని తనదని అంటున్నాడని తెలిపారు. ఇందుకుగాను అక్కడి స్మశాన వాటిక వద్ద గ్రామస్తులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన వేణుగోపాల్ దొరకు సంబంధించిన భూమిని తరాల కిందట స్మశాన వాటికకు కేటాయిస్తూ మౌఖికంగా తెలిపారని అన్నారు. ఆనాటి నుండి నేటి వరకు గ్రామంలోని అన్ని కులాల వారు ఇక్కడ స్మశాన వాటిక నిర్వహిస్తున్నారని అన్నారు. 1.16 ఎకరాలకు సంబంధించిన ఈ భూమిని జొన్నాడ నర్సింలు తన పేరున అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, ఇప్పుడు దానిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. రెవెన్యూ రికార్డు (పహాణీ) ల్లో 1955 నుండి ఈ భూమి స్మశాన వాటికగా నమోదు చేయబడి ఉందన్నారు. నర్సింలు తండ్రిని కూడా ఇక్కడే ఖననం చేశారని తెలిపారు. గ్రామంలోని 150 కుటుంబాలకు, 500 మంది జనాభా ఉంటారని, వీరంతా దీనిని ఉపయోగిస్తారని అన్నారు. దీంతో పాటు ఇతర సర్వే నెంబర్లను కూడా అతని పేరున రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని, ఇందులో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి భవనాలతో పాటు ఒక గుడి కూడా ఉందని తెలిపారు. అతనికి భూమి రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చిన సి.తరుణ్ కుమార్, సిహెచ్. వేణుగోపాల్ రావు లు ఎవరో తమకు తెలియదని అన్నారు. 70, 80 సంవత్సరాల క్రితం మరణించిన వేణుగోపాల్ రావు పేరున ఉన్న ఈ భూమి 2021లో వీరి పేరు పైన ఎలా పట్టా అయిందని ప్రశ్నించారు. ఇది తప్పకుండా అక్రమ రిజిస్ట్రేషన్ అయి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. దీనిపైన రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపించి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదరు రిజిస్ట్రేషన్ రద్దు చేసి, 85 సర్వే నెంబర్ లోని 1.16 ఎకరాల భూమిని స్మశాన వాటికకు కేటాయించాలని కోరారు. అప్పటివరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## కొండకల్ జిల్లా పరిషత్

# ఉన్నత పాఠశాల లో యోగ దినోత్సవం






శంకరపల్లి – వాస్తవతెలంగాణ న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శంకరపల్లి మండల పరిధి కొండకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా కార్యక్రమం విద్యార్థుల చేత నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కొండకల్లోని యోగా మాస్టర్ గిరి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ధ్యానము మరియు యోగాసనాల గురించి వివరించారు ప్రతిరోజు యోగా చేయడం వలన ఆరోగ్యంగా ఉంటాము మరియు మానసిక ఆందోళనలు అన్ని దూరం అవుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు యోగాను ఆచరించి ఆరోగ్య దేశ నిర్మాణానికి బాటలు వేయాలి - ఎంపీ ఈటల రాజేందర్






మేడ్చల్ – వాస్తవతెలంగాణ :సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ కోసం ఋషులు పూర్వికులు అందించిన యోగాను ప్రతి ఒక్కరు ఆచరించి ఆరోగ్య దేశ నిర్మాణానికి బాటలు వేయాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారుపతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం అంతర్జాతీయ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీ ఈటల ఈ సందర్భంగా మాట్లాడుతూ మనిషికి ఎన్ని ఆస్తులు అంతస్తులు, పదవులు ఉన్న ప్రశాంతత కరువైందని అన్నారు. నేటి ఉరుకుల పరుగుల సమాజంలో మనిషి తీవ్ర ఒత్తిడికి లోనై రోగాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. శారీరిక శ్రమ కరువై చిన్న పెద్ద, పేద గొప్ప అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరికి ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని అన్నారు. ఒత్తిడి తగ్గించుకుంటే ఏదైనా సాధించవచ్చు, ముఖ్యంగా ఆరోగ్యాన్ని కాపాడుకో పచ్చని అందుకు యోగ సాధన ఎంతో ఆవశ్యమని అన్నారు. ఆర్థిక అభివృద్ధితో పాటు ఆరోగ్య దేశంగా భారత్ ఆదర్శవంతంగా తయారు కావాల్సిన అవసరం ఉందన్నారు. మరోసారి ప్రపంచానికి విశ్వ గురువుగా దేశాన్ని నిలిపేందుకు మనకు పరంపరగా వస్తున్న యోగాను ఆచరించి ఆరోగ్యవంతులుగా జీవించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య దేశాన్ని తయారు చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యోగాను అందరికీ అందించాలని సంకల్పంతో 10 సంవత్సరాల క్రితం అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రారంభించడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, మేడ్చల్ మాజీ జెడ్పిటిసి శైలజా హరినాథ్, జిల్లా రైతు సమితి మాజీ అధ్యక్షుడు నందా రెడ్డి, డబిల్ పూర్ మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు ఆంజనేయులు, పతాంజలి సమితి జిల్లా అధ్యక్షుడు కిషోర్, మేడ్చల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హరినాథ్, కోశాధికారి మల్లారెడ్డి, ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, పతాంజలి సభ్యులు కవిరాజ్, మురళి, శ్రీనివాస్, తారక్, ప్రవీణ, పుష్పలత నాయకులు ప్రభాకర్ రెడ్డి, కిషన్ రావు, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మమ్మద్ ఇమ్రాన్ జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి (వాస్తవతెలంగాణ )కూకట్ పల్లి వెంకటేశ్వర నగర్ వాస్తవ్యులైన డీజే లైఫ్ స్టైల్ యజమాని మహమ్మద్ ఇమ్రాన్ పుట్టినరోజు సందర్భంగా వారు మిత్రులు వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా వారి మిత్రులు శ్రవణ్ టిల్లు, దేవా, రాజు, హర్ష, శేఖర్, పండరి, రాము, సంతు, మారుతి సాగర్ తదితరులు కలిసి ఒక చిరుకానుక బహుకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భవిష్యత్తులో మరింత ఉన్నతమైన స్థానంలో ఉండాలని కోరుకుంటు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు



# అక్రమంగా మట్టి తరలిస్తున్న 3 టిప్పర్లు, హిటాచి పట్టివేత: ఎస్ఐ శివానందం




తూప్రాన్ వాస్తవతెలంగాణ న్యూస్ ప్రతినిధి : తూప్రాన్ మండలంలోని ఘనపూర్ శివారులో గురువారంఅర్ధరాత్రి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తవ్వి తరలిస్తున్న ఒక హిటాచి మూడు టిప్పర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శివానందం తెలిపారు అర్ధ రాత్రి సమయంలో అక్రమంగా మట్టి ని తరలిస్తున్నరన్న నమ్మదగిన సమాచారం మేరకు 3 టిప్పర్లు 1 హిటాచిని అదుపులోకి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు , ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన రవాణా చేసిన వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని తూప్రాన్ మండల ఎస్సై శివానందం హెచ్చరించారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ్మ




తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో 8 కోట్ల 40లక్షల పనులకు మంత్రి దామోదర్,ఎంపి రఘునందన్ రావు,ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కలిసి పటాన్చెరు, వాస్తవతెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో 8 కోట్ల 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన మున్సిపల్ పరిపాలన భవనాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి ప్రారంభించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అనంతరం కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా స్తంభం, మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించారు. రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన గద్దర్ మల్టీపర్పస్ ఆడిటోరియం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు.

# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల అభివృద్ధి - మంత్రి దామోదర...

### మంత్రి దామోదర్ తో కలిసి తెల్లాపూర్ మున్సిపల్ భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న నీలం మధు, కాటా శ్రీనివాస్ గౌడ్




పటాన్చెరు, వాస్తవతెలంగాణ న్యూస్:శుక్రవారం తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరైన తెల్లాపూర్ మున్సిపాలిటీ భవన ప్రారంభోత్సవం,గద్దర్ ఆడిటోరియం మరియు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మెదక్ కాంగ్రెస్ ఎంపీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధుముదిరాజ్ ,పటాన్చెరువు ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ పటాన్ చెరు ప్రాంత అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని వివరించారు.పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తన వంతుగా సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

### కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన:మాజీ మంత్రి హరీష్ రావు,ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



పటాన్చెరు, వాస్తవతెలంగాణ న్యూస్: పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గల ప్రొఫెసర్ జయశంకర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు,పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరైన శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు జిల్లా పరిషత్ చైర్పర్సన్ మంజు శ్రీ జయపాల్ రెడ్డి, చింత ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి




కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన:మాజీ మంత్రి హరీష్ రావు,ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిపటాన్చెరు, వాస్తవతెలంగాణ న్యూస్: పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గల ప్రొఫెసర్ జయశంకర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు,పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరైన శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు జిల్లా పరిషత్ చైర్పర్సన్ మంజు శ్రీ జయపాల్ రెడ్డి, చింత ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు.

# సింగరేణి కోల్ బ్లాకుల వేలంలో రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కంపెనీ పాల్గొనకూడదు.

### సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక డిమాండ్ గోదావరిఖని

### హెచ్ఎంఎస్ ప్రధాన కార్యాలయంలో ఐక్యవేదిక సమావేశము జరిగినది

రామగుండం, వాస్తవతెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)హెచ్ఎంఎస్ రియాజ్, జే నారాయణ, ఐ ఎఫ్ టి యు ఐ కృష్ణ, ఈ నరేష్, టి ఎస్ యు ఎస్ కామెర గట్టయ్య, కుమారస్వామి, ఏ ఐ ఎఫ్ టీ యు జి రాములు, ఎం రాయమల్లు, జి ఎల్ బి కే ఎస్,ఐఎఫ్టియు ఈ రామకృష్ణ, ఈ రాజేందర్, టిఎన్టిసి నిమ్మకాయల ఏడుకొండలు, దామోదర్ రెడ్డి, కోటగిరి పాపయ్య.లు పాల్గొన్నారు తేదీ జులై 3న హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మేధావులు ట్రేడ్ యూనియన్లతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించుటకు నిర్ణయం తీసుకోవడం జరిగింది.జూన్ 24 నుండి జూలై 3వ తేదీ లోపున సింగరేణిలోని కోల్ మైండ్స్ పై గేట్ మీటింగ్ నిర్వహించాలని కొత్తగూడెం, భూపాలపల్లి,శ్రీరాంపూర్, గోదావరిఖనిలో ప్రెస్ మీట్స్ నిర్వహించాలని విస్తృత ప్రచారం చేయాలని తీర్మానించడం జరిగింది. రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం మరొక తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి సింగరేణిలోని కార్మికులు ఎదుర్కొంటున్న వాస్తవపరిస్థితులు మరియు సింగరేణి బ్లాకులు సింగరేణికే చెందాలని వేలంలోకి పోకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించడం జరిగింది.ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు రియాజ్, ఐ కృష్ణ,కామెర ఘటయ్య, జి రాములు, రాజేందర్, ఏడుకొండలు మాట్లాడుతూ సింగరేణి నాలుగు బొగ్గు బ్లాకులు సింగరేణికే చెందాలని రాష్ట్ర ప్రభుత్వం గుజరాత్ రాష్ట్రంలో నిర్వహించినట్టుగానే మన రాష్ట్రంలో కూడా అదే విధానం పాటించాలని వేలంలోకి రాష్ట్ర ప్రభుత్వం గానీ సింగరేణి గానీ వెళ్ళకూడదని ఎవరు పాల్గొన్న కార్మికులు ప్రజలు హర్షించారని వేలం ద్వారా ఏ కంపెనీ ఈ బొగ్గు బ్లాక్లని కైవసం చేసుకున్న ఆ ప్రాంతంలో ప్రజలందరినీ కదిలించి బొగ్గు పెల్ల కూడా కార్పొరేట్ శక్తులకు చందనీయమని ఎంతటికైనా ప్రతిఘటించి సింగరేణి సంస్థను సింగరేణి భవిష్యత్తును కాపాడుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు

# పేకాట స్థావరం పై దాడి పేకాట ఆడుతున్న ఆడుగురుని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

### -పరారిలో మరో ఏడుగురులిరూ.16,080/- నగదు, 06 మొబైల్స్, 4 బైక్లను స్వాధీనం



రామగుండం, వాస్తవతెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు) రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ జూలపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోనీ ఏలుగేడు మండలం లాల పల్లి శివారులో డబ్బులు పందెం గా పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ రవి ప్రసాద్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, మహేందర్, కానిస్టేబుల్ శేఖర్, అఖిల్ మల్లేష్, సునీల్ లతో కలిసి రైడ్ చేయగా 06 గురు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది. మరో ఏడుగురు పరారు కావడం జరిగింది.పట్టుబడిన వారి వద్ద నుండి రూ.16,080/- నగదు, 06 మొబైల్స్, 4 బైక్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టుబడిన వ్యక్తులను మరియు స్వాధీనం చేసుకున్న నగదు, సెలఫోన్లు, ద్విచక్ర వాహనాలు మరియు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం జూలపల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది.పట్టుబడిన నిందితుల వివరాలులి1. నల్ల మహేష్ రెడ్డి 2. నాగుల సాయికుమార్, ముప్పిడి తోట 3. ఎండీ. అజీజ్, ఎలిగేడు4. ఎండీ. ఆఫిజ్, ఎలిగేడు 5. తిప్పిరెడ్డి రవీందర్ రెడ్డి,లాల పల్లి 6. తప్పట్ల అజయ్ కుమార్ చర్ల భూత్కూర్,పరారిలో ఉన్న వారి వివరాలులి7.ముంజం పల్లి సతీష్, ఎలిగేడు 8.గజ్జెల తిరుపతి, ధూళికట్ట 9.బెజ్జంకి సూరజ్ 10.శేఖర్, ధూళికట్ట 11.పల్లెపు అంజయ్య, దొంగతుర్తి 12.ముత్యం కనకయ్య,ముప్పిడి తోట
13.మహిపాల్ రెడ్డి, బంజార్ పల్లి

# కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ రవికుమార్ నాగండ్ల కు గురు బ్రహ్మ అవార్డు




రామగుండం, వాస్తవతెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ రవికుమార్ నాగండ్ల కి అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గురు బ్రహ్మ అవార్డుతో నేషనల్ యూత్ ప్రాజెక్ట్ తెలంగాణ యూనిట్ ఘనంగా సన్మానించడం జరిగింది. కేవలం విద్య అంటే వ్యాపారం కాదు, ఒక సామాజిక బాధ్యత అని తలంచి రామగుండం పారిశ్రామిక ప్రాంతం మరియు చుట్టుప్రక్కల గల ఎంతోమంది పేద విద్యార్థులకు చేయూతనిచ్చి విద్యలో ప్రోత్సహించి వారిని మునుముందుకు పోయే విధంగా, తీర్చిదిద్దుతున్నందుకుగాను ఈ అవార్డును ఇవ్వటం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు కె.యాదవరాజు గారు తెలిపినారు,ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నాగండ్ల జమున, ప్రిన్సిపల్ వెంకన్న, అకాడమిక్ ప్రిన్సిపల్ %ూ%.తిరుపతిరెడ్డి గారు మరియు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# " అంతర్జాతీయ యోగా దినోత్సవ" వేడుకలు..

### భాగ్యరథి జూనియర్ కళాశాలలో ఘనంగా జరిగాయి




కుత్బుల్లాపూర్ - వాస్తవతెలంగాణ న్యూస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ పరిధిలోని భాగ్యరధి జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం" వేడుకలను యోగ నిపుణురాలు నాగమణి,కళాశాల విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలిసిఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి పురాతనమైన భారతీయ సంస్కృతిలో భాగమైన యోగను అభ్యసించడం ద్వారా శారీరక ధృడత్వంతో పాటు మానసిక పరిపక్వత లభించి లక్ష్యంపై దృష్టి ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను అభ్యసించి ప్రపంచానికి యోగా విశిష్టతను తెలియజేయాలన్నారు. యోగా చేయటం ద్వారా ప్రతి మనిషి ధృఢంగా తయారు అవుతారు. యోగను అభ్యసించడం ద్వారా శారీరక ధృడత్వంతో పాటు మానసిక పరిపక్వత లభిస్తుంది అని అన్నారు. యోగా వలన రోగ నిరోధక శక్తి పెంచుతుందని ఎన్నో రోగాలను అరికట్టవచ్చు అని విద్యార్థులతో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు ఎన్ వెంకట్ రెడ్డి డైరెక్టర్లు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సిద్దులగుట్ట క్షేత్రాన్ని సందర్శించిన సిద్దేశ్వర మహారాజు, నందీశ్వర మహారాజ్




ఆర్మూర్ జూన్ 21, వాస్తవతెలంగాణ ప్రతినిధి : సుప్రసిద్ధ దేవస్థానం సిద్దులగుట్ట క్షేత్రాన్ని శ్రీశ్రీశ్రీ రాజయోగి సిద్దేశ్వర మహారాజు సిద్దిపేట, శ్రీశ్రీశ్రీ నందీశ్వర మహారాజ్ సిద్దులగుట్టతో కలిసి సందర్శించారు. శివాలయం, రామాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సిద్దులగుట్ట కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సిద్దేశ్వర మహారాజు మాట్లాడుతూ సిద్దులగుట్ట ఎంతో గొప్ప క్షేత్రమని,అత్యంత తపస్సు శక్తి గల ప్రాంతమని తెలిపారు. ఇంత శక్తివంతమైన క్షేత్రంలో తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద రెండవ పిరమిడ్ శ్రీ నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మహా శక్తి క్షేత్రాన్ని నిర్మించడం ఎంతో గొప్ప విషయం అని ఈ పిరమిడ్ లో ప్రతి ఒక్కరూ ధ్యానం చేసి అత్యంత శక్తిని పొందాలని పిరమిడ్ ధ్యాన మందిరాలు గొప్ప శక్తి క్షేత్రాలని ఈ శక్తివంతమైన గుట్టపై ఉన్న ఈ పిరమిడ్ లో ధ్యానం చేసి ఆత్మజ్ఞానులు కావాలన్నారు.ఈ కార్యక్రమంలోపియస్ఎస్ ఎం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి, సిద్దులగుట్ట కమిటీ సభ్యులు భారత్ గ్యాస్ సుమన్, కొడిగెల మల్లయ్య, సీనియర్ పిరమిడ్ మాస్టర్ బొడ్డు దయానంద్, జీకే రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మామిడిపల్లి గ్లోరియస్ పాఠశాలలో ఇంటర్నేషనల్ యోగ డే కార్యక్రమం




ఆర్మూర్ జూన్ 21, వాస్తవతెలంగాణ ప్రతినిధి : ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి గ్లోరియస్ హై స్కూల్ నందు ఇంటర్నేషనల్ యోగ డే సెలబ్రేషన్స్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు యోగ ఆసనాలు చేశారు యోగ ద్వారా ఆరోగ్యం మానసిక ఉల్లాసాని ఇస్తుంది అని యోగ ప్రతిరోజు చేయడం ద్వారా విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెంపొందించుకోవచ్చని పెర్కిట్ 21వ కౌన్సిలర్ లిక్కి శంకర్ వివరిచ్చారు. ఈ కార్యక్రమం లో తపస్వి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు పద్మావతి తపస్వి ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ చైర్మన్ గంగాధర్ సెక్రెటరీ దిలీప్ రెడ్డి డైరెక్టర్ శ్రీనివాస్ పి ఈ టి ప్రదీప్ గ్లోరియస్ ప్రిన్సిపల్ శారద ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఆర్మూర్ శ్రీ సరస్వతీ విద్యా మందిర్ లో ఘనంగా ప్రపంచ యోగ దినోత్సవం

## - విద్యార్థులకు యోగ పై అవగాహన కల్పిస్తున్న రాం కిషోర్





ఆర్మూర్ జూన్ 21, వాస్తవతెలంగాణ ప్రతినిధి ఆర్మూరు పట్టణం లోని శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో శుక్రవారం రోజున ప్రపంచ యోగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల పభందన కారిణి సభ్యులు రాం కిషోర్ యోగ పై పిల్లలకు అవగాహన కల్పించడం జరిగినది.తదనంతరం పిల్లలతో సూర్య నమస్కారాలు ,యోగ ఆసనాలు కూడా చేయించడం జరిగినది.యోగ యొక్క ప్రాముఖ్యత తెలియజేస్తూ మన ఆరోగ్యాన్ని కాపాడుకోడానికి యోగ యొక్క అవసరం చాలా ఉంది అని విద్యార్థులకు తెలియజేయడం జరిగినది.తదుపరి జిల్లా కార్య దర్శి రవి నాథ్ మాట్లాడుతూ పిల్లలకు చిన్నప్పటినుండి యోగ చేయడం వలన ఆరోగ్యం తో పాటు మేదా శక్తి కూడా పెరుగుతుందని తెలియజేశారు.పాఠశాల మేనేజ్మెంట్ భాను తేజ మరియు ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ మాట్లాడుతూ యోగ వలన శారీరక మానసిక వికాసం పెరుగుతుందని తెలియజేశారు . ఈ కార్యక్రమం లో జిల్లా కార్య దర్శి రవి నాథ్ ,యోగ ట్రైనర్ రాం కిషోర్,పాఠశాల ప్రభందన కారిణి అధ్యక్షులు వంశి కృష్ణ,అభిమన్యు,మాతాజీలు ,ఆచార్యులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజుని పరామర్శించిన - ఎంపి ధర్మపురి అరవింద్



ఆర్మూర్ జూన్ 21, వాస్తవతెలంగాణ ప్రతినిధి: ఆర్మూర్ పట్టణం పెర్కిట్ లోని ఇటీవల ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు తండ్రి పాలెపు చిన్న రెడ్డి స్వర్గస్తులైనారు. శుక్రవారం రోజున నిజామాబాద్ ఎం పి ధర్మపురి అరవింద్ పాలెపు రాజు వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్మూర్ నియోజకవర్గ మండల బిజెపి మండల అధ్యక్షులు ఆర్మూర్ బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరుగా వరివిత్తే విధానాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారి



వాస్తవతెలంగాణ - కూసుమంచి : ఈరోజు కూసుమంచి మండలంలోని మల్లాయిగూడెం గ్రామంలోని దాసరి గోపి అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో సీడ్ కమ్ ఫెర్టి డ్రిల్ల్ ద్వారా నేరుగా వరి విత్తే పద్ధతిని మరియు కుసుమంచి రెవెన్యూలో ని యడవల్లి రమణా రెడ్డి గారి వ్యవసాయ క్షేత్రంలో నేరుగా వేసిన వరి పొలాలను మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వానాకాలంలో వరి వేయవలసిన రైతులందరూ నేరుగా విత్తె పద్ధతులైనటువంటి వెదజల్లడం, డ్రం సీడర్ లాగడం, సీడ్ కం ఫర్టి డ్రిల్లు ద్వారా నేరుగా వరి విత్తడం పద్ధతులను అవలంబించడం శ్రేయస్కరిమని సూచించారు. ఈ పద్ధతుల ద్వారా విత్తనాలపై పెట్టే ఖర్చు సగానికి సగం తగ్గడంతో పాటు నాటుపెట్టేందుకు కూలీల ఖర్చు కూడా తగ్గుతుందని, కూలీల కొరతను అధిగమించవచ్చని, అంతే కాకుండా సుమారు ఎకరానికి రూపాయలు 7000 నుండి 8000 వరకు ఆదా చేయవచ్చని మరియు నాటు పెట్టే విధానం లేనందువలన పంట కాలం 10 నుండి 15 రోజులు ముందుగా వస్తుందని తెలిపారు .కావున అధిక సంఖ్యలో రైతులందరూ సులువైన ఈ పద్ధతులను అవలంబించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని సాధించవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు సౌమ్య,ప్రియాంక, నిఖిల మరియు రైతులు పాల్గొన్నారు.

# రేపు జరిగే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముట్టడినీ విజయవంతం చేయండి.- ఎర్ర అఖిల్ కుమార్ పిడిఎస్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి




సూర్యాపేట టౌన్ ,జూన్ 21 (వాస్తవతెలంగాణ న్యూస్) : నీట్ పరీక్ష పేపర్ల లీకేజీ పై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించి, మళ్ళీ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ అన్ని విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో రేపు జరిగే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముట్టడిని విజయవంతం చేయాలి అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్ లో విలేఖర్ల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ ఎంబీబీఎస్,ఇతర వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్-యూజీ ఎంట్రన్స్ పరీక్ష లీకేజి పై దేశవ్యాప్తంగా విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఆందోళనలు చేస్తున్న దేశ ప్రధాని మోదీ స్పందించక స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. బిహార్ లో రూ.30 లక్షలకు నీట్ ప్రశ్నపత్రాలు విక్రయించారని,ఈ వ్యవహారంలో అరెస్టులు అవుతున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ఒకే సెంటర్ నుంచి పరీక్ష రాసిన 8 మంది విద్యార్థులకు 720 మార్కులు రావడం చూస్తే బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్ళకు కట్టినట్టుగా అర్థమవుతుంది అన్నారు. ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (%చీూ%)ను రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నీట్ నిర్వహణలో నిత్యం వివాదాలు జరుగుతున్న నేపథ్యంలో నీట్ పరీక్షను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని అన్నారు.లక్షలాది మంది విద్యార్థులు న్యాయం చేయాలనీ రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేస్తుంటే మన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ఆవుల గురించి మాట్లాడుతున్నారు తప్పా దేశ భవిష్యత్ ను కాపాడవలసిన విద్యార్థుల గురించి పట్టించు కోవడం లేదన్నారు. అందుకే నీట్ పరీక్షను రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలని, దీనిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, 24లక్షల విద్యార్థుల కుటుంబాలకు ప్రధాన మంత్రి క్షమపనలు చెప్పాలని డిమాండ్ చేస్తూ అన్ని విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో రేపు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముట్టడిని నిర్వహిస్తున్నాం అన్నారు. దీనిలో విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొనాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు సూరం విజయ్ రెడ్డి,ఉపేందర్, వీరేష్, వీరబాబు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసిన గిడ్డంగుల శాఖ చైర్మన్

ఖమ్మం - వాస్తవతెలంగాణ : ఖమ్మం కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు...ఖమ్మం నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ముజమిల్ ఖాన్ గారిని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు మర్యాద పూర్వకంగా కలిశారు.కలెక్టర్ కార్యాలయం లో కలిసిన అనంతరం శాలువా తో కలెక్టర్ గారిని రాయల గారు సత్కరించారు...

# స్నేహితుల ఔదార్యం

## - కామెర్ల వ్యాధితో మృతిచెందిన జర్పుల జగన్

## - అతని కుటుంబానికి పూర్వ స్నేహితుల ఆర్థిక తోడ్పాటు



కూసుమంచి వాస్తవతెలంగాణ : ఖమ్మం రూరల్ : కామెర్ల వ్యాధితో బాధపడుతూ మృతిచెందిన ఓ వ్యక్తి కుటుంబానికి ఆర్థిక తోడ్పాటును అందించారు అతని పూర్వ స్నేహితులు.... భవిష్యత్తులోనూ అతని కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారే ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ జెడ్పిఎస్ఎస్ పాఠశాలకు చెందిన 2003బ్యాచ్ పదవతరగతి విద్యార్థులు... వివరాల్లోకి వెళ్ళితే ఖమ్మం రూరల్ మండలం జాన్ బాద్ తండా గ్రామానికి చెందిన జర్పుల జగన్ ఇటీవల కామెర్ల వ్యాధితో బాధపడుతూ మృతిచెందారు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నేపథ్యంలో అతని కుటుంబాన్ని ఆదుకోవాలనే సదుద్దేశ్యంతో జగన్ పదవ తరగతి మిత్రులు సీహెచ్ చంద్రశేఖర్, సంగం విజయ్ , టి. రాంబాబు తదితరులు కలిసి వాళ్లకు తోచిన సాయాన్ని అందించారు. అధైర్యపడవద్దని ఆపదలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# ఘనంగా జయశంకర్ జయంతి



ఖమ్మం - వాస్తవతెలంగాణ : తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం ఖమ్మం తెలంగాణా భవన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అతిథి గా హాజరై జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం జయశంకర్ ఎంతగానో కృషి చేశారని తెలిపారు.విద్యా వేత్త గా ఆయన ప్రజల్లో లో తెలంగాణ కాంక్షను మేల్కొలిపి వారికి అండగా నిలిచారని పేర్కొన్నారు.అటువంటి ఆయన ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,ఉప్పల వెంకట రమణ బుర్రి వెంకట్ కుమార్,బత్తుల మురళి ,డోకుపర్తి సుబ్బారావు,పగడాల నరేందర్,ఎస్.కే. షకీనా , జక్కుల లక్ష్మయ్య,ఎస్.డి.బుడాన్, అహ్మద్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

